ఉల్లాస్ పరీక్షకు సిద్ధం చేయండి : ఎంపీడీవో సురేష్

విశాలాంధ్ర-చీపురుపల్లి : అండర్ స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లివింగ్ లెర్నింగ్ ఆల్ ఇన్ సొసైటీ కన్వర్ సింగ్ మీటింగ్ వెలుగు మరియు ఐసిడిఎస్ సిబ్బంది కి ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నాడు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత 3 నెలల నుండి చదవడం, వ్రాయడం, చిన్న చిన్న లెక్కలు తెలుసుకోవడం పైన శిక్షణ తీసుకొన్న డ్వాక్రా సంఘాలలో గల సభ్యులకి తేది 23-03-2025 ఆదివారం నాడు పరీక్ష నిర్వహించడం జరుగుతుంది అని ఎంపీడీవో వివరించారు. ఈ పరీక్ష నిర్వహించే విధానం, పరీక్ష సెంటర్స్, మార్క్స్ వివరాలు, వంటి విషయాలు పైన వెలుగు మరియు ఐసిడిఎస్ సిబ్బందికి కన్వెర్జెన్సీ మీటింగ్‌లో ఎంపీడీఓ తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏపీఎం ఎన్ అప్పలనాయుడు, సీసీలు, వివోఏలు, ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు గృహ యోగం

- 15,226 ఇళ్ల నిర్మాణానికి అదనపు సాయం...
- ఎస్సి, బిసిలకు రూ.50వేలు
- ఎస్టిలకు రూ.75వేలు, పిటిజిలకు రూ.లక్ష

విశాలాంధ్ర-విజయనగరం : పేదలకు గృహయోగం పట్టనుంది. వారి సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం సాయం చేస్తోంది. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా వేలాది ఇళ్లు అసంపూర్తిగా నిలిచిపోగా, వాటిని పూర్తి చేసేందుకు ప్రభుత్వం ముందుకు వచ్చి అదనపు ఆర్థిక సాయాన్ని ప్రకటించింది. ఈ అదనపు ఆర్థిక సాయంతో తమ ఇళ్లను పూర్తి చేసుకొనేందుకు లబ్ధిదారులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో మంజూరై అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇళ్లకు మోక్షం కలగనుంది. గతంలో ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్, గ్రామీణ్ పథకాల క్రింద ఇళ్లు మంజూరయ్యాయి. ఒక్కో ఇంటి నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.లక్షా, 80వేల సహాయాన్ని అందజేసింది. అయితే ఈ సాయంతో ఇంటి నిర్మాణం పూర్తికాకపోవడంతో, జిల్లాలో 15,837 ఇళ్ల నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో ఇప్పటికే నిలిచిపోయిన ఇళ్ల లబ్దిదారుల్లో బిసిలకు, ఎస్సిలకు రూ.50వేలు, ఎస్టిలకు రూ.75వేలు, ఆదివాసీ గిరిజన తెగలకు రూ.లక్ష అదనపు సాయం అందనుంది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకం 1.0 క్రింద 2016-17 నుంచి 2023-24 మధ్య, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ్ పథకం 1.0 క్రింద 2016-17 నుంచి 2022-23 మధ్య, ప్రధానమంత్రి జన్‌మన్ క్రింద 2023-24 నుంచి 2025-26 మధ్య మంజూరై, డిసెంబరు 10, 2024 నాటికి పురోగతిలో ఉన్న ఇళ్లకు మాత్రమే ఈ అదనపు సాయం వర్తిస్తుంది. అయితే 2024 డిసెంబరు 10 నాటికి పూర్తి బిల్లు చెల్లించేందుకు బదిలీ ఆర్డర్ చేసి ఉండకూడదు. పూర్తికాని ఇళ్లను సంబంధిత సచివాలయ సిబ్బంది లేదా ఇంజనీరింగ్ సహాయకులు ఫొటోలు తీసి ఈ నెల 22వ తేదీలోగా వెబ్సైట్లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు జిల్లాలో సుమారు 15,226 మందికి లబ్ధి చేకూరనుంది. వీరిలో ఎస్సిలు 2,231, ఎస్టిలు 565, బిసిలు 12,240, ఆదివాసీ గిరిజన తెగలు 190 మంది ప్రయోజనం పొందనున్నారు. వచ్చే రెండు నెలల్లో ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేయాల్సి ఉంటుంది.

సద్వినియోగం చేసుకోవాలి... డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కలెక్టర్ : ప్రభుత్వం అందిస్తున్న ఈ అదనపు సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. ప్రస్తుతం ఇళ్ల నిర్మాణానికి ఇది అనుకూలమైన సమయమని చెప్పారు. అదనంగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా, ఇసుకను కూడా ప్రభుత్వమే ఉచితంగా ఇస్తోంది కాబట్టి, లబ్దిదారులు వీటిని వినియోగించుకొని సకాలంలో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసుకోవాలని సూచించారు.

అదానీ స్మార్ట్ మీటర్లతో కరెంటు మీటర్ రీడింగ్ కార్మికుల పొట్టలు కొడతారా..?

ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపాటు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్:అదానీ స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి వేలాదిమంది విద్యుత్ మీటర్ రీడింగ్ తీసే కార్మికుల పొట్టలు కొడతారా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బుగత అశోక్ మండిపడ్డారు. గురువారం దాసన్నపేట విద్యుత్ భవన్ ముందు ఎపి విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) నిరసన ధర్నా చేపట్టి అనంతరం ఎస్.ఇ, టౌన్ డి.ఇ, రూరల్ డి.ఇలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బుగత అశోక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సంస్థలైన ఎస్పిడిసిఎల్, ఏపిఈపిడిసిఎల్, ఐపిడిసిఎల్ పరిధిలో సుమారు 4,500 వేల మంది విద్యుత్ మీటర్ రీడర్స్ గత 20 సంవత్సరాలుగా పని చేస్తున్నారన్నారు. 20 ఏళ్లుగా భద్రత లేని కాంట్రాక్ట్ కార్మికులుగా నిధులు నిర్వర్తిస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం చేయాలని ఓ పక్క ఆందోళన చేస్తుంటే మరోపక్క నుండి గతంలో చంద్రబాబు నాయుడు ప్రతిపక్షంలో ఉన్నపుడు స్మార్ట్ మీటర్లను వ్యతిరేకించి నేడు బిజెపితో జత కట్టారు కాబట్టి కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లను ప్రోత్సహిస్తుండటం వలన రీడింగ్ కార్మికులను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి రోజూ ఇంటింటికి వెళ్లి కరెంట్ రీడింగ్ తీసి కన్స్యూమర్స్కు ఇవ్వటంతోపాటు సంస్థకు ప్రజలకు మధ్య వారధిగా పని చేస్తున్నారన్నారు. విద్యుత్ సంస్థనే నమ్ముకుని ఎప్పటికైన సంస్థలోనే ఉద్యోగ భద్రత దొరుకుతుందని ఆశతో పని చేస్తున్న మీటర్ రీడింగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు తీసుకొచ్చి రోడ్డు ఉపాధి లేకుండా చేసే పరిస్థితి తెచ్చిందని, తమ కుటుంబాలను ఏ విధంగా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక్కొక్క సర్వీసుకు కేవలం 3.60 పైసలు పీస్ రేటుతో నెలకు 6వేల నుండి 10వేల రూపాయలలోపు మాత్రమే వేతనంతో పనిచేస్తున్న వారి కుటుంబాలను పోషించుకుంటున్న దిన వేతన జీవుల పై ఇలాంటి నిర్ణయాలు చేయడం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతూ విధులు నిర్వర్తిస్తున్న ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని యాజమాన్యం పైన, ప్రభుత్వం పైన వివిధ రూపాలలో ఒత్తిడి తెస్తూ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ పోరాటాలు చేస్తున్నామని తెలిపారు. అనేక సంవత్సరాలుగా మీటర్ రీడర్స్ ఐక్యం చేస్తూ వేతనాలు పెంపుకోసం, ఉద్యోగ భద్రత కోసం యూనియన్ కృషి చేస్తున్నదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం దృష్టికి మీటర్ రీడర్స్ సమస్యలు తీసుకుపోయామని, ఉద్యోగ భద్రత కోసం సంప్రదింపులు, వినతులు, ఆందోళన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో మీటర్ రీడర్స్ న్యాయమైన సమస్యలు పరిష్కారం చేయకపోతే భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకుని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ పోరాటాల్లో రీడింగ్ కార్మికులు సంసిద్ధం అవ్వాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు సింగంపల్లి శ్రీనివాసరావు, పసుపర్తి శ్రీకాంత్ (ఎస్.కోట సబ్ డివిజన్), విజయనగరం సబ్ డివిజన్ నుంచి గోక రమణ, (గజపతినగరం సబ్ డివిజన్) ఆది, రీడింగ్ కార్మికులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసర వస్తువులు వితరణ

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలం చింతపల్లి గ్రామంలో రెండు రోజుల క్రితం అగ్ని ప్రమాదం జరిగింది. మైలపల్లి రాము, సల్లా సూరిబాబులకు చెందిన రెండు పూరిళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నికి ఆహుతయ్యాయని తెలుసుకుని, నెల్లిమర్ల నియోజకవర్గ శాసనసభ్యులు లోకం నాగమాధవి ఆదేశాల మేరకు ఈ విపత్కర పరిస్థితుల్లో జనసేన తరఫున సహాయం చేయటం కోసం బాధితులను పరామర్శించి తక్షణ సహాయంగా నిత్యావసర వస్తువులు చింతపల్లి జనసేన నాయకులు బర్రి పోలయ్య, బర్రి తాతారావు, వాసుపల్లి అప్పన్న, సీతయ్య చేతులమీదుగా పంపిణీ చేసి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే అధికారుల ప్రభుత్వ ఇళ్లు మంజూరు అయ్యేలా చూస్తామని హామీ ఇచ్చారు. గ్రామస్తులతో మాట్లాడుతుండగా డ్రైనేజీల నిర్వహణ బాగోలేదని, డ్రైనేజీ నిర్వహణ లోపం వల్ల గ్రామస్తులు అనేక అంటువ్యాధుల బారిన పడే అవకాశం ఉన్నందున, తద్వారా తరచూ వ్యాధుల బారిన పడుతున్నామని తెలుపగా, పంచాయతీలో గల బర్రిపేట, నీలగెడ్డపేట మరియు కొత్తూరు ప్రాంతాల్లోగల కొన్ని డ్రైనేజీ పరిస్థితిని ప్రత్యక్షంగా చూసి ఈ సమస్యను కార్యక్రమ తక్షణమే పరిష్కరిస్తామని చెప్పారు. ఈకార్యక్రమంలో జనసేన మండల పార్టీ అధ్యక్షులు జలపారి అప్పడు దొర(శివ), జనసేన సీనియర్ నాయకులు కొలిచిన రమేష్, బూర సతీష్, లంకలపల్లి వెంకటేష్, తదితర జనసైనికులు పాల్గొన్నారు.

వల్లంపూడి ఎస్ఐపై అట్రాసిటీ కేసులో డీఎస్పీ విచారణ

అందుబాటులోలేని ఫిర్యాదుదారులు, సాక్షులు

విశాలాంధ్ర-వే పాడ: మండలంలోని వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవిపై నమోదైన అట్రాసిటీ కేసుకు సంబంధించి డిఎస్పీ ఎం.వీరా కుమార్ గురువారం గుడివాడ గ్రామంలో విచారణ చేపట్టారు. ఈనెల 11న గ్రామానికి చెందిన శ్రీవేణుగోపాలస్వామి తీర్థ మహోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన డాన్స్ బేబీ డాన్స్ కార్యక్రమాలు దగ్గర గ్రామానికి చెందిన యువకులు వల్ల వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి జరిగిన వివాదంలో గ్రామానికి చెందిన ఎస్సీలను వల్లంపూడి ఎస్సై బొడ్డు దేవి కులం పేరుతో దూషించారంటూ గ్రామానికి చెందిన ఎస్సీలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు కావడంతో గురువారం విజయనగరం డిఎస్పీ ఎం.వీరా కుమార్ గుడివాడ గ్రామంలో గల రచ్చబండ వద్ద ఫిర్యాదు దారులు, సాక్షుల కోసం కొంతసేపు వేచి చూశారు. అక్కడకు ఎవరూ రాకపోవడంతో డిఎస్పీ వీరాకుమార్ ఎస్సీ కాలనీలో గల ఫిర్యాదుదారుల ఇంటికి వెళ్లి వాకబు చేశారు. బాధితుడి కుటుంబ సభ్యులతో మాట్లాడగా ఫిర్యాదుదారుల ఇంట్లో లేరని తెలిపారు. ఈ కేసు విషయంలో ఫిర్యాదుదారులు, సాక్షులు అందుబాటులో లేకపోవడంతో మరో దఫా విచారణ చేపడతామని అన్నారు. కాగా అంతకుముందు గ్రామానికి చేరుకున్న డిఎస్పీ వీరా కుమార్, రూరల్ సీఐ ఎల్ అప్పలనాయుడు గ్రామానికి చేరుకోగా రాష్ట్ర దళితబహుజన రైతు సంఘం ప్రధాన కార్యదర్శి, ప్రముఖ న్యాయవాది గాలి ఈశ్వరరావు సంఘటన విషయమై అధికారులతో మాట్లాడుతుండగా గ్రామానికి చెందిన కొందరు పెద్దలు కలుగజేసుకొని మా గ్రామంలో జరిగిన సంఘటనలకు మీకు సంబంధమేమిటని దురుసుగా మాట్లాడుతుండగా స్పందించిన రూరల్ సీఐ అప్పలనాయుడు అట్రాసిటీ కేసు విషయమై దర్యాప్తు విషయంలో ఇలాంటి ప్రవర్తనకు తావు లేదని విచారణ చేపట్టే సమయంలో అందరూ సహకరించాలని గ్రామస్తులను మందలించారు. ఈ విచారణలో డిఎస్పీ వెంట ఎస్ కోట రూరల్ సీఐ ఎల్. అప్పలనాయుడు, వల్లంపూడి పోలీసులు ఉన్నారు.

రేషన్ లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోవాలి

విశాలాంధ్ర-భోగాపురం : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రేషన్ కార్డులు కలిగి ఉన్నలబ్ధిదారులందరు వారి ఈ కేవైసీని మార్చి నెల ఆఖరిలోపు పూర్తి చేసుకోవాలని తాసిల్దార్ ఎం సురేష్ తెలిపారు. మండలంలో ఈ కేవైసీ పూర్తి చేయని లబ్దిదారులు, రేషన్ కార్డులో కొత్తగా చేర్చబడిన వారు దగ్గరలో ఉన్న రేషన్ షాపు లేదా గ్రామ సచివాలయాలకు వెళ్లి ఆధార్, రేషన్ కార్డులను చూపి వేలిముద్రలు వేసి వారి యొక్క ఈ కేవైసీ ని ఈనెలాఖరులోపు పూర్తి చేసుకోవాలని ఆయన తెలిపారు. అలాగే ఈ కేవైసీ చేయించుకోవాల్సిన లబ్దిదారుల వివరాలతో కూడిన జాబితా సంబంధిత రేషన్ షాప్ డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నదని తెలియజేశారు.

అక్రమ సంబంధంతో భార్యను పట్టుకున్న భర్త

విశాలాంధ్ర-గజపతినగరం : మండలంలోని పాత బగ్గాం గ్రామానికి చెందిన కుమిలి ఆదినారాయణ భార్య కృష్ణవేణి అదే గ్రామానికి చెందిన అప్పల గురునాయుడుతో అక్రమ సంబంధంతో బుధవారం సాయంత్రం ఒకే గదిలో బొండపల్లి మండలం బోడ సింగిపేట గ్రామంలో గదిలో ఉండగా ఆదినారాయణ కృష్ణవేణి భర్త వచ్చి వారి ఇరువురు ఉండగా తలుపులకు తాళం వేసి బొండపల్లి పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్లో రసీద్, తలుపులకు తాళం వేసిన తాళం మీడియాకు చూపించారు. తన కుటుంబంలో చిచ్చురేపిన గురునాయుడుపై తగిన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని కోరారు.

కెజిబివి కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోండి

విశాలాంధ్ర-మెంటాడ : మండలంలోని కెజిబివి పాఠశాల/కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరమునకు 6వ, 7,8,9,10,11వ తరగతి మరియు 12 మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశం కొరకు మార్చి 22 తేదీ నుండి ఏప్రిల్ 11తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని ప్రిన్సిపాల్ శారద గురువారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా కళాశాలలో 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరమునకు (ఎంపిసి)గ్రూపు వారికి అడ్మిషన్లు జరుగుచున్నాయి అని ఆమె అన్నారు. వారికి కూడా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. (హెచ్ టి టీ పి ఎస్ ://ఏపీ కెజిబివి. ఏపీసీఎఫ్ఎస్ ఎస్. ఇన్)వెబైసైట్ ఇంటర్నెట్ సెంటర్ నందు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఏమైనా సందేహాలు ఉంటే పాఠశాల లో సంప్రదించాలని అన్నారు.

ఆకుల సీతంపేట ఎంపీపీ పాఠశాలను ఎంఈఓ సందర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని ఆకుల సీతంపేట గ్రామంలోగల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను మండల విద్యాశాఖాధికారి పి.బాల భాస్కరరావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు తరగతి గదులు, కిచెన్ గార్డెన్ మొదలగునవి పరిశీలించారు. అంతరం విద్యార్థులతో తెలుగు, ఇంగ్లీష్, చదివించడం, రాయించడం చతుర్విధ ప్రక్రియలు చేయించడం, టెబుల్స్ చదివించడం వర్క్ బుక్స్ మొదలగునవి పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

ఉచిత న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోండి

మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి : వివిధ కేసుల్లో సబ్ జైల్లో ఉన్న ఖైదీలు మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలకు దరఖాస్తు చేస్తే ఉచిత న్యాయం అందిస్తామని అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సబ్ జైలును మండల న్యాయ సేవా సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి ఎస్ అరుణశ్రీ సందర్శించారు. సబ్ జైల్లో సమస్యలు ఉంటే తెలియజేయాలని కోరారు. అనంతరం ఫోక్స్ చట్టంపై అవగాహన కల్పించారు.

బోరుబావి ఆక్రమణ తొలగించి మరమ్మతులు చేపట్టిన అధికారులు

విశాలాంధ్ర వార్తకు స్పందన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని దిగువపాలెం పంచాయతీలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటుచేసిన బోరు బావి ప్రైవేట్ వ్యక్తులు స్వాధీనం, తాగునీటికై ప్రయాణికులు అవస్థలు అనే శీర్షికన విశాలాంధ్ర దినపత్రికలో ప్రచురితమైన కథనంపై ఆర్డబ్ల్యూఎస్ అధికారులు ఎట్టకేలకు స్పందించారు. మండలంలోని దిగువపాలెం గ్రామ జంక్షన్ అనంతపురం దేవరాపల్లి ఆర్ అండ్ బి రహదారి శివ ప్రైవేటు ఉన్నత పాఠశాల వద్ద మూడు రోడ్ల కూడలిలో స్థానికుల ప్రయాణికుల తాగునీటి సౌకర్యార్థం ఏర్పాటుచేసిన బోరుబావిని ఆక్రమణకు గురి కావడంతో తాగునీటికి అవస్థలు పడుతున్నారని విశాలాంధ్ర దినపత్రికలో కథనం ప్రచురితమవడంతో స్పందించిన ఆర్డబ్ల్యూఎస్ ఏఈ దేవి తన సిబ్బందితో బోరుబావి పరిస్థితిని పరిశీలించారు. ఈ మేరకు గురువారం ప్రైవేటు వ్యక్తుల స్వాధీనం చేసుకున్న బోరుబావిని ఆక్రమణల చెర నుండి తొలగించి బోరు బావికి మరమ్మతులు చేపట్టి బోరుబావికి హెడ్ బిగించారు. అలాగే ఇకపై ఈ బోరు బావిని ఆక్రమించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె హెచ్చరించారు. దీంతో స్థానికులు ప్రయాణికులు వేసవి దృష్ట్యా తాగునీటి అవస్థలు తీరుతాయని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పట్టాలిచ్చారు... స్థలం చూపండి..

నిరుపేదలకు ఇళ్ల స్థలాలు మంజూరుచేయాలంటూ సిపిఎం డిమాండ్

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మేజరు పంచాయతీ పరిధి పాతసుంకరపాలెం గ్రామంలోని సుమారు 15మంది నిరుపేదలకు అప్పటి టీడీపీ పాలనలోనే రెవెన్యూ అధికారులు పట్టాలిచ్చారు. స్థలాల్ని అప్పగించలేదని, అలాగే మండల కేంద్రంలో అర్హులైన నిరుపేదలకు తక్షణమే ఇళ్ల స్థలాలు మంజూరుచేయాలని, పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గించాలని కోరుతూ సిపిఎం జిల్లా కమిటీ నాయకులు గాడి అప్పారావు, వ్యవసాయ సంఘ నాయకులు గొంప కృష్ణమూర్తి ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ బి.నీలకంఠరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాధితుల తరఫున సిపిఎం నాయకులు మాట్లాడుతూ కార్పొరేట్ వ్యవస్థలకు వేలాది ఎకరాలు కొద్ది వ్యవధిలోనే ధారాదాం చేసిన రెవెన్యూ యంత్రాంగానికి నిరుపేదలకు 15రోజుల్లోగా ఇళ్ల స్థలాలు చూపించాలని, లేదంటే కొత్తవలస పరిధిలో ఉన్న ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తామని తేల్చిచెప్పారు. ఇందుకు తహసీల్దార్ నీలకంఠరావు స్పందించి పాతసుంకరపాలెంలో గతంలో ఇచ్చిన ఇళ్ల పట్టాలకు సంబంధించి పూర్తి విచారణ జరిపి అర్హులకు న్యాయం చేస్తామన్నారు. అలాగే మండలంలో అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వ నిబంధన మేరకు హౌసింగ్ ఫర్ ఆల్ కార్యక్రమంలో భాగంగా త్వరలో ఇళ్ల స్థలాలు మంజూరుచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆదిబ రాజేష్, వీఆర్ఓలు లాలం రాధాకృష్ణ, రామానుజం తదితరులు ఉన్నారు.

కిసాన్ క్రాంతి యాప్‌తో బహుళ ప్రయోజనాలు

డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి కమలాకర్

విశాలాంధ్ర-మెరకముడిదాం : కిసాన్ క్రాంతి ఎఫ్.పి.ఓ ఆధ్వర్యంలో బుదరాయ వలస గ్రామంలో ఈరోజు డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి కమలాకర్ మీటింగ్ పెట్టి సుమారు 60మంది రైతులకు అవగాహన కోసం ఫార్మర్ చాట్ యాప్ ద్వారా కలిగే ప్రయోజనాలు తెలియజేశారు. దీనిద్వారా సుమారు 100 కిలోమీటర్ల పరిధిలోగల అన్ని మార్కెట్లలో అన్ని పంటల ధరలు తెలుస్తాయన్నారు. పంటలకు నష్టం చేకూర్చే చీడ పురుగుల గురించి చెప్పి, ఏవి సమయాల్లో ఎంత మోతాదులో క్రిమి సంహారక మందులు వెయ్యాలో తెలిపారు. ప్రతి రైతు భూమి సారం తెలుసుకోవడానికి మట్టి పరీక్షలు చేసుకోవాలని తెలిపారు. కిసాన్ క్రాంతి ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ కిట్లో మట్టి పరీక్షలుచేయడానికి పరికరాలు ఉన్నాయన్నారు. ఆండ్రాయిడ్ మొబైల్లో యాప్ డౌన్లోడ్ చేసి పూర్తి స్థాయిలో వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెడ్ కోఆర్డినేటర్ శివ, కిసాన్ క్రాంతి ఎఫ్‌పిఓ, సీఈఓ వెంకట్ రెడ్డి, కిసాన్ ఎఫ్‌పిఓ అధ్యక్షులు బాలి చిన్నారి, గ్రామ రైతులు, యువ రైతులు పాల్గొన్నారు.

తాత్కాలిక మరమ్మతులకు చర్యలు

విశాలాంధ్ర వార్తకు స్పందించిన అధికారులు

విశాలాంధ్ర-రాజాం : రాజాం-చీపురుపల్లి రోడ్డులో గాయత్రి కాలనీ సమీపంలో ప్రమాదకరంగా ఉన్న గొయ్యిని కప్పించేందుకు ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇటీవల విశాలాంధ్ర పత్రికలో పొంచి ఉన్న ప్రమాదం:ఆర్అండ్‌బీ అధికారుల నిర్లక్ష్య ధోరణి... ప్రజల ప్రాణాలపై ఇంత నిర్లక్ష్యమా... అనే శీర్షిక తో ప్రచురితం అయిన కథనానికి స్పందించి నిధులు లేని కారణం గా తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు. ఈ విషయమై విశాలాంధ్ర ప్రతినిధి ఆర్అండ్‌బి ఏఈఈ నాగభూషణ్ ను వివరణ కోరగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతానికి మా వద్ద నిధులు లేకపోవడంతో తాత్కాలికంగా మరమ్మతులు మాత్రం చేయిస్తున్నామని, నిధుల సమకూరిన తర్వాత శాశ్వతంగా బాగు చేయిస్తామని నాగభూషణ్ తెలిపారు. ఏదిఏమైనా ఇది తాత్కాలిక మరమ్మతులు మాత్రమే. కావున ఉన్నత అధికారులు స్పందించి, ఈ కల్వర్టును పర్మినెంట్ గా బాగు చేసి ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ని కలిసిన ఎమ్మెల్యే బేబీనాయన

విశాలాంధ్ర-బొబ్బిలి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని అమరావతిలో కలిసి గొల్లాది వంతెన ఆవశ్యకతపై ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబీ నాయన) వివరించారు. బొబ్బిలి నియోజకవర్గం బాడంగి మండలం గొల్లాది గ్రామంలో వేగావతి నదిపై వంతెన నిర్మాణం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా రా..కదలిరా సభలో టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ శంఖారావం సభలో మాట ఇచ్చినట్లు గుర్తుచేస్తూ, ఆ వంతెన నిర్మాణం వలన కేవలం బొబ్బిలి బాడంగి ప్రాంతానికే కాకుండా రాజాం మండలం,గజపతినగరం నియోజకవర్గంలో దత్తిరాజేరు, చీపురుపల్లి నియోజకవర్గంలో మెరకముడిదాం గ్రామాలతో పాటు బొబ్బిలి మరియు పార్వతీపురం మన్యం జిల్లాల అనుసంధానానికి ఉపయోగపడుతుందని నిధులు మంజూరు చేసి న్యాయం చేయాలని కోరారు.

నీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు

నగర పాలక కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం : వేసవికాలంలో నీటి ఎద్దడి తలెత్తకుండా అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా ఆంధ్ర జలాశయం నుండి విడుదల అయిన నీరు చంపావతి నది ద్వారా విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య తెలిపారు. ఆంధ్ర ప్రాజెక్టు గేట్ నెంబర్ 2 నుండి ఈ మేరకు గత పది రోజుల క్రితం నీటిని విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ బిఆర్ అంబేద్కర్ సూచనలతో ఇరిగేషన్ అధికారులతో సంప్రదింపులు జరిపిన కమిషనర్ ప్రతి ఏడు వలె ఈసారి కూడా నీటి విడుదలకు చొరవ చూపారు. ఆంధ్ర జలాశయం నుండి నేరుగా మక్కువ, పిల్లిపాడు, మెంటాడ, గజపతినగరం, బొండపల్లి, జామి మీదుగా మొత్తం 40 కిలోమీటర్లు ప్రవహించి నెల్లిమర్ల వద్దనున్న చంపావతి నది వద్ద అమృత టాంకుల వద్దకు చేరుతుంది. అక్కడ ఇన్ ఫిల్టరేషన్ బావుల వద్ద నుండి నెల్లిమర్ల మాస్టర్ పంప్ హౌస్ ద్వారా విజయనగరం నగరపాలక సంస్థకు నీటి సరఫరా జరుగుతుందని కమిషనర్ పల్లి నల్లనయ్య ఈ సందర్భంగా తెలిపారు. వేసవిలో కూడా నగర ప్రజలకు యధావిధిగా మంచినీటి సరఫరా చేసేందుకు అన్ని విధాల జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలు కూడా నీటిని వృధా చేయకుండా అవసరమైన నీటిని మాత్రమే వినియోగించుకుని ఆన్ ఆఫ్ స్విచ్‌లను విధిగా వినియోగించుకోవాలని ఆయన సూచించారు.

గిరిజన వర్సిటీ పేరుతో భూములు సేకరించి... నేడు గ్రేహౌండ్స్ అంటూ మోసగిస్తారా..!

- హామీలు నెరవేర్చాకే గ్రామసభ తీర్మానం...
- లేకుంటే మా శవాలపై నిర్మాణాలు చేపట్టండి
- అప్పన్నదొరపాలెం గ్రామసభలో ఆర్డీఓకు మొరపెట్టుకున్న గిరిజనులు

విశాలాంధ్ర-కొత్తవలస : 10ఏళ్ల క్రితం సుమారు 526ఎకరాల్లో కేంద్ర గిరిజన యూనివర్సిటీ కొత్తవలస మండలం, రెల్లి రెవిన్యూ పరిధి అప్పన్నదొరపాలెంలో ఏర్పాటుచేస్తామని ఆనాటి అధికారులు, ప్రజాప్రతినిధులు నమ్మబలికితేనే తమ సాగులో ఉన్న భూములు ప్రభుత్వానికి ఇచ్చామని... నేడు పోలీస్ గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ అంటూ గ్రామసభతో మోసగించడం సమంజసమా అంటూ అప్పన్నదొరపాలెం గిరిజనులు రెవిన్యూ అధికారులను ప్రశ్నించారు. గురువారం గ్రామంలోని రామాలయం వద్ద సర్పంచ్ జోడు రాములమ్మ అధ్యక్షతన విజయనగరం ఆర్డీఓ దాట్ల కీర్తి, కొత్తవలస తహసీల్దార్ బి.నీలకంఠరావు ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ముందుగా సభనుద్దేశించి ఆర్డీఓ మాట్లాడుతూ సర్వే నంబరు 1-8లో ప్రభుత్వం గతంలో సేకరించిన సుమారు 511.26ఎకరాల్లో పోలీస్ గ్రేహౌండ్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుచేసేందుకుగాను నిర్ణయించిందని ఇందుకుగాను గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఉగ్గిన గిరిబాబు, నర్సింగరావు, పైడిరాజుతో పాటు మరికొందరు తమ సమస్యలను ఆర్డీఓ దృష్టికి తీసుకొచ్చారు. గిరిజన వర్సిటీ పేరుతో ఆనాడు ఇదే టీడీపి పెద్దల సాక్షిగా 178మంది గిరిజన రైతులకు జీవనాధారమైన, సాగులో ఉన్న సుమారు 179.13ఎకరాల విస్తీర్ణం గల జీడి, మామిడి తోటలను 7ఆంశాలతో కూడిన హామీలతో తమనుండి తీసుకున్నారని, నేటికీ వాటి ఊసే లేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ప్రధానంగా భూమికి బదులు భూమిని ఇచ్చి వాటికి అనుకూలతే పట్టాలు మంజూరు చేయడంతో పాటు తోటల సాగుకు సహకారం, నష్టపోయిన చెట్లకు పరిహారం, ఇళ్ల స్థలాలు కేటాయింపు ఇవ్వన్నిస్తామని, అర్హతకలిగిన వారికి ఉద్యోగాలు, యువతకు ఉపాధి కల్పన, గ్రామాభివృద్ధి వంటి గత హామీలను నెరవేర్చిన తరువాతే గ్రామసభ తీర్మానం ఇస్తామని.. లేకుంటే మా శవాలపై నిర్మాణాలు చేపట్టండంటూ గిరిజనులు ఒక్కసారిగా సభలో భావోద్వేగానికి గురయ్యారు. గత పాలకులు, అధికారులు ఇచ్చిన హామీలు నేటికీ నెరవేరకపోవడంతో తమ జీవనశైలిలో ఎటువంటి మార్పు లేదని, వందలేళ్లుగా సాగులో ఉన్న తోటలను కోల్పోయి ఎన్నో ఇబ్బందులు పడుతున్నామని, గిరిజనులపై ప్రభుత్వాలకు ఇంతటి చిన్నచూపా అంటూ బాధిత రైతులు ఆర్డీఓ ముందు కన్నీరుమున్నీరయ్యారు. గిరిజనుల సమస్యల ఓర్పుగా విన్న ఆర్డీఓ కీర్తి గిరిజనులపై వారించి.. ఓదార్చి ప్రయత్నం చేసినప్పటికీ.. ఫలితం లేకపోయింది. హామీలు నెరవేరుతాయి... తమ బతుకులు మారుతాయని 10ఏళ్లుగా ఆశతో నిరీక్షించి విసిగిపోయిన గిరిజనులు గ్రేహౌండ్స్ ఏర్పాటుకు సహకరించమని గ్రామసభలో తెగేసి చెప్పారు. కాదు...కూడదు అంటే మా శవాలపై నిర్మాణాలు చేపట్టండంటూ అసహనానికి గురయ్యారు. మినిట్స్ బుక్ లో సైతం సంతకాలు చేయమంటూ మొండికేశారు. సర్పంచ్ రాములమ్మ, ఉప సర్పంచ్ అక్కయ్య, ఎంపీటీసీ ఉగ్గిన రాంబాబు తదితరుల సమక్షంలో ఆర్డీఓ కీర్తి, తహసీల్దార్ నీలకంఠరావు లు గ్రామస్తులతో చర్చలు జరిపారు. ఇప్పటికే ఇళ్ల స్థలాలను మంజూరు చేసామని, గ్రామానికి బదులు భూమి హామీకి గాను గతంలో సుమారు రూ.50లక్షలతో ప్రభుత్వ భూముల్లో జంగిల్ క్లియర్ చేసిందని, రైతులకు పట్టాలు మంజూరు చేస్తామని చెప్పారు. గత హామీల పూర్తి అమలు, సమస్యల పరిష్కారంపై ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామంటే గ్రామసభ మినిట్స్ బుక్ ద్వారా పంపాలని అవగాహన కల్పించిన అనంతరం గిరిజనులు సంతకాలు చేశారు.

ఈనెల 22న మండల సర్వసభ్య సమావేశం : ఎంపీడీఓ

విశాలాంధ్ర-వేపాడ : మండల కేంద్రమైన వేపాడలో ఈనెల 22న మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం నిర్వహించబడినని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ సూర్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం మండల పరిషత్ అధ్యక్షుడు దొగ్గ సత్యవంతుడు (సతీష్) అధ్యక్షతన నిర్వహించబోయే ఈ మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి మండలంలో ఉన్న అధికారులు ఆయా శాఖల పూర్తి సమాచారంతో హాజరుకావాలని అలాగే ఈ సమావేశానికి మండలంలోని 29గ్రామ పంచాయతీల గ్రామాల సర్పంచులు ఎంపీటీసీ లతోపాటు అధికారులు అందరూ హాజరు కావాలని ఆయన కోరారు.

గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ సొంత భవనం ఏర్పాటు చేయాలి

ఎస్ఎఫ్ఐ డిమాండ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వద్ద నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్ష , కార్యదర్శులు జి సూరిబాబు, కె రాజు మాట్లాడుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్.ఎఫ్.ఐ పోరాట ఫలితంగా 2019లో పట్టణానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం ముందుకొచ్చిందని, అయితే దాదాపుగా 6 సంవత్సరాలు కళాశాల ప్రారంభమైనప్పటికీ సొంత బిల్డింగ్ లేకపోవడం దారుణం అన్నారు దాదాపుగా ప్రతి సంవత్సరం నాలుగు వందలకు పైగా విద్యార్థులు కళాశాలలో చేరుతున్న భవనం కూడా కేటాయించకపోవడం అనేది ప్రభుత్వం విద్యార్థులు పక్షాన మొండివైఖరి చూపుడమేనని, ఈరోజు సాంస్కృతిక డిగ్రీ కళాశాలలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు క్లాసులు నిర్వహిస్తున్నారన్నారు. అయితే రెండు కళాశాలలు ఒకే భవనంలో ఉండడంతో పూటకు ఒక కళాశాల చొప్పున తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు దీనివల్ల విద్యార్థులంతా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు వెంటనే సొంత బిల్డింగు ఏర్పాటుకు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు సౌమ్య , సోమేష్, పట్టణ నాయకులు గుణ, మురళి, పండు పాల్గొన్నారు.

బానాదిలో నేడు శ్రీఅభయాంజనేయస్వామి 20వార్షికోత్సవ తీర్థం

- మధ్యాహ్నం 12 గంటల నుంచి భారీ అన్నసమారాధన
- మధ్యహ్నం 3గంటల నుంచి గుర్రాల పరుగు ప్రదర్శన

విశాలాంధ్ర-వేపాడ : మండలంలోని బానాది గ్రామంలోని శ్రీ అభయాంజనేయ స్వామి వారి 20వ వార్షికోత్సవ తీర్థ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిపేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. ఉదయం 6గంటల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అలాగే మధ్యహ్నం 12గంటల నుంచి తుమ్మపూడి రమేష్ బాబు, విజయలక్ష్మి దంపతుల ఆర్థిక సాయంతో భారీ అన్నసమారాధన జరుగుతుంది. మధ్యహ్నం1గంట నుంచి భర్తవానిపాలెం గ్రామం వారిచే మహిళా కోలాటం ప్రదర్శన జరుగుతుంది. అలాగే మధ్యహ్నం 3గంటల నుంచి. గుర్రాల పరుగు పందెం జరుగుతుంది. సాయంత్రం 6గంటల నుంచి కుండల పోటి జరుగుతుంది. గ్రామ సర్పంచ్ కర్రి యశోద, పాల సంఘం అధ్యక్షుడు గళ్ళ రామ చంద్రుడు,మాజీ ఉపసర్పంచ్ మైచర్ల అప్పన్నదొర, గళ్ళచిన రాము మాష్టర్, పలువురు యువకులు మహిళలు ఆధ్వర్యంలో తీర్థ మహోత్సవం ఘనంగా జరగనుంది.

బీజేపీ బలోపేతమే లక్ష్యం : జిల్లా బిజెపి అధ్యక్షులు రాజేష్ వర్మ

విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరంలో స్థానిక శిశు మందిర్ ఆవరణలో గురువారం జరిగిన మండల కమిటీ సమీక్ష సమావేశం లో ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ అధ్యక్షతన మండల పార్టీ అధ్యక్షులు భాస్కరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బిజెపి కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ పార్టీకి కష్టపడిన వారే ముఖ్యమైన కార్యకర్తలని అన్నారు. రానున్న రోజుల్లో పార్టీ బలోపేతం దిశగా పనిచేయాలని కోరారు. బిజెపితోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. అలాగే ఇప్పుడు ఇస్తున్న పథకాలు బియ్యం, ఉపాధి హామీ, రైతు భరోసా, ఇంటింటి కొళాయిలు వంటి పథకాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అలాగే రానున్న రోజుల్లో విభాగాలకు చెందిన నామినేటెడ్ పోస్టుల భర్తీకి బిజెపి తరఫున చర్యలు తీసుకుంటామని అని అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీ తరఫున ఎంత మంది ఉన్నారో తెల్చుకొని ఒక లెక్క ప్రకారం మండలాల్లో మండల అధ్యక్షులతో మాట్లాడి తరువాత జిల్లా అధ్యక్షులకు రాష్ట్ర అధ్యక్షులకు కార్యదర్శిలకు పంపాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు దేవర ఈశ్వరరావు, నాయకులు సరిది దుర్గాప్రసాద్, అరిసెట్టి ఏడుకొండలు, మండపాక భారతి, రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రభుత్వ ఉపాధ్యాయులకు తక్షణమే ఐఆర్ చెల్లించాలి

పిఆర్‌టియు స్టేట్ అసోసియేట్ అధ్యక్షుడు ఆల్తి రాంబాబు

విశాలాంధ్ర-మెరకముడిదాం : ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు తక్షణమే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఐ. ఆర్ చెల్లించాలని పిఆర్టియు స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి రాంబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎంపీయుపి స్కూల్ చిన్న బంటుపల్లి నందు ఉపాధ్యాయులతో కలిసి మాట్లాడుతూ ఆయన ఈ ప్రకటన చేశారు. ఉపాధ్యాయుల బదిలీలు చట్టం తీసుకొచ్చిన విధంగా డిఎ, పిఆర్సి, ఐఆర్, ఏపీజిఎల్ఐ, పిఎఫ్, పార్ట్ పేమెంట్స్, ఫైనల్ పేమెంట్ మొదలగు ఆర్థికపరమైన అంశాలు ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు అందేవిధంగా చట్టం చేయాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో ఆర్ సింహాద్రి, టి మహేష్, ఏ శ్రీహరి, వై శ్రీనివాసరావు, ఎస్ రామారావు, జి అప్పలనాయుడు, ఆర్ నారాయణరావు, మోహన్‌రావు, శ్రీదేవి, త్రివేణి, పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కారానికి సీపీఎం నిరసన

విశాలాంధ్ర-తెర్లాం : మండల కేంద్రంలో గురువారం తెర్లాం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ప్రజా సమస్యలు పరిష్కారానికి ప్రజా చైతన్య యాత్రలో భాగంగా సిపీఎం పార్టీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. తోటపల్లి కుడి కాలువ నుండీ 300 మీటర్లు బండి వెడల్పు గల గోర్జి ద్వారా సతివాడ లింగయ్య చెరువుకు సాగునీరు కాలువ ద్వారా 5.చెరువులు 1500 ఎకరాలకు సాగునీరు ఇవ్వవచ్చు, వర్షాభావ పరిస్థితులు వలస శతివాడ, గొలుగువలస సింగిరెడ్డివలస, అప్పలం పేట,బూరిపేట తదితర గ్రామాల రైతులు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు. ఈ కాలువ ఆక్రమించిన వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకొని ఈ కాలువ ద్వారా లింగయ్య చెరువుకు నీరు అందిస్తే దాని కిందనున్న లింక్ ఫీడర్ ఛానెల్ ద్వారా ఐదు చెరువులకు నీరు అందించవచ్చు అని ఈ 6 గ్రామాలు సస్యశ్యామలం అవుతాయని తక్షణమే అధికారులు జోక్యం చేసుకోవాలని సిపీఎం నాయకులు ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్.తిరుపతినాయుడు, పి.సన్యాసినాయుడు తదితరులు సిపీఎం నాయకులు పాల్గొన్నారు.

రైతుకు రాయితీపై పంటల నూర్పిడి యంత్రం అందజేత

విశాలాంధ్ర-జామి: మండలంలోని జామి పంచాయతీ అప్పన్నపాలెం గ్రామానికి చెందిన రైతుకు జాతీయ ఆహార భద్రతాపథకం కింద మంజూరైన బహుళ పంటల నూర్పిడియంత్రంను గురువారం మండల వ్యవసాయాధికారి పి.కిరణ్ కుమార్ అందజేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలానికి 7 బహుళ పంటల నూర్పిడి యంత్రాలను లక్ష్యంగా ఇచ్చారన్నారు. రూ.2,60,000 విలువల కలిగిన ఈయంత్రంకు కేంద్రం రూ.80వేలు రాయితీగా ఇస్తుందన్నారు. మిగిలిన మొత్తాన్ని రైతులు కంపెనీకి డిడి లేదా నెఫ్ట్ ద్వారా చెల్లించవచ్చన్నారు. అలాగే వీటితోపాటు మండలానికి 26 బాటరీ స్ప్రేయర్స్,13 పవర్ స్ప్రేయర్స్, 30 ట్రాక్టర్‌తో నడిపే పరికరాలైన దుక్కుసెట్స్, కేజ్‌వీల్స్, లెవిలింగ్ బ్లేడ్స్, తదితర పరకరాలను లక్ష్యంగా ఇచ్చారని, అవసరమైన రైతులు వెంటనే వ్యవసాయకార్యాలయాన్ని సంప్రదించాలని ఏవో సూచించారు.

నేడు జామి రోజువారీ మార్కెట్ ఆశీలు వేలం

విశాలాంధ్ర-జామి: జిల్లాలోనే రెండవ అతిపెద్ద రోజువారీ కూరగాయల మార్కెట్‌గా పేరొందిన జామి మార్కెట్‌లో ఆశీలు వసూలుకు శుక్రవారం వేలం నిర్వహించనున్నామని పంచాయతీ కార్యదర్శి ఎస్.రమణారావు తెలిపారు. ఉదయం 11గంటలకు పంచాయతీ కార్యలయం వద్ద వేలంను ఇవోపిఆర్‌డి ఉమా, గ్రామ సర్పంచ్ చిప్పాడ లక్ష్మి, ఉపసర్పంచ్ అల్లుపద్మల సమక్షంలో గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఈవేలం నిర్వహిస్తామన్నారు. అలాగే మద్యాహ్నం పారిశుద్య కార్మికులు తగినంతమంది సరఫరా చేసేందుకు, ఇతర విభాగాలకు అవసరమైన వారిని నియమించేందుకు టెండర్లును ఖరారు చేస్తామన్నారు. ఆసక్తి ఉన్న వారు ఈవేలంలో పాల్గొనవచ్చున్నారు.

ఘన, వ్యర్థాల నిర్వహణపై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-రాజాం : రాజాం మండలంలోని సోపేరు గ్రామంలో గురువారం చెత్త సంపద కేంద్రంలో ఘన వ్యర్థాల నిర్వహణపై పంచాయతీ కార్యదర్శులు, క్లాప్ మిత్రాలకు ఎంపీడీవో వావిలపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. తడిచెత్త నుంచి వర్మీ కంపోస్ట్ తయారీ, పంచాయతీల ఆర్థికాభివృద్ధిలో పొడిచెత్త అమ్మకాలతో కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. వ్యర్థాల నిర్వహణలో ప్రజల భాగస్వామ్యం గురించి ఈ సందర్భంగా తెలిపారు.

కేజీబీవీ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-కొత్తవలస : కొత్తవలస మండలంలోని తుమ్మికాపల్లి- నిమ్మలపాలెం మధ్యలో ఉన్న కేజీబీవీ(కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయం) పాఠశాలలో 2025-26వ విద్యా సంవత్సరానికిగానూ 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు గానూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.విజయకుమారి గురువారం ఒక పర్యటనలో తెలిపారు. 6వ తరగతిలో 40 సీట్లు, ఇంటర్ ప్రవేశానికి 40 సీట్లను భర్తీ చేసేందుకు గాను అర్హత, ఆసక్తి గల విద్యార్థినిలు మార్చి 22 నుంచి ఏప్రిల్ 11వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు.

హుండీల ఆదాయం రూ. 1.18 లక్షలు

విశాలాంధ్ర-రాజాం : స్థానిక నవదుర్గ, జ్ఞాన సరస్వతి దేవి అమ్మవార్ల దేవాలయం హుండీల లెక్కింపు గురువారం జరిగింది. ఈవో పి.శ్యామలరావు ఆధ్వర్యంలో జరిగిన లెక్కింపునకు పర్యవేక్షకునిగా పోలిపల్లి అమ్మవారి ఆలయం ఈవో మాధవరావు హాజరయ్యారు. ఆ ధర్మకర్త వానపల్లి నర్సింగరావు, విశ్రాంత మేనేజర్ కూరాడ వెంకటరావు, అర్చకులు రామాయణం శ్రీనివాస శర్మ, రంప రామచంద్ర శర్మ, సిబ్బంది పాల్గొన్నారు. 55 రోజులకు జరిగిన లెక్కింపు లో రూ. 1.18 లక్షలు ఆదాయం వచ్చినట్టు ఈవో వెల్లడించారు.

ఆర్టీసీలో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : విజయనగరం డిపో నందు త్వరలో ప్రారంభం కానున్న హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణకు సంబంధించిన 21వ బ్యాచ్ నందు చేరుటకు ఆసక్తి కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరడమైనదని డిపో మేనేజర్ శ్రీనివాసరావు తెలిపారు. లైట్ వెహికల్ లైసెన్స్ కలిగి ఒక సంవత్సరం అనుభవం ఉన్న 21 సం. నిండిన వారు ఈ హెవీ వెహికల్ డ్రైవింగ్ ట్రైనింగ్ కు అర్హులని. మొత్తము శిక్షణ 40 రోజుల పాటు వుంటుందన్నారు. కావున ఆసక్తి గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని ఉపాధి అవకాశాలు మెరుగుపరచు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 7382924030, 9866649336 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

అక్షరాస్యతతోనే అభివృద్ధి సాధ్యం

ఎంపీపీ పీరు బండి హైమావతి

విశాలాంధ్ర-గంట్యాడ : అక్షరాస్యత తోనే అభివృద్ధి సాధ్యమని గంట్యాడ ఎంపీపీ పీరు బండి హైమావతి అన్నారు. గంట్యాడ మండల పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలు వివో ఏలు వాలంటీర్ల తో వెలుగు ఏపిఎం సులోచన దేవి అధ్యక్షతన ప్రత్యేక సమావేశము జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిదిగా ఎంపీపీ పీరుబండి హైమావతి హాజరైనారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉల్లాస్ పరీక్షలో అందరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించాలని మార్చ్ 23వ తేదీన 1830 మంది పరీక్షలకు హాజరవుతున్నారని అందరూ విజయం సాధించాలని నిరక్షరాశులకు చదువు నేర్పిన వలంటీర్లను అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సి సెల్ చైర్మన్ పీరు బండి జైహింద్ కుమార్ ఎంపీడీవో ఆర్ వి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

పన్నులు వసూలుపై ప్రత్యేక దృష్టి

- మున్సిపల్ కమిషనర్ రామప్పల నాయుడు
- బకాయిదారులకు నేరుగా కమిషనర్ ఫోన్

విశాలాంధ్ర-రాజాం : రాజాం మున్సిపాలిటీలో పన్ను బకాయిల 'పెద్ద పద్దుల వారికి' మున్సిపల్ కమీషనర్ జె. రామప్పలనాయుడు నేరుగా ఫోన్ లో మాట్లాడుతున్నారు. మరో పది రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనున్నది. పన్ను వసూళ్ల లక్ష్యాలు చేరువవ్వాల్సి ఉంది. రాజాం మున్సిపాలిటీలో ఇప్పటివరకు సుమారుగా 70% పన్ను వసూళు జరిగాయి. అయితే, పెద్ద పద్దులు మాత్రం ఉండిపోయాయి. వారి నుంచి సిబ్బంది వసూళు చేయడం కష్టతరంగా మారింది. ఎక్కేగుమ్మం, దిగే గుమ్మం అనేలా సిబ్బంది వెళ్తున్నా, స్పందన కన్పించడం లేదు. మేనేజర్ శ్రీనివాసరావు కూడా సంప్రదిస్తున్నా, అంతగా ఫలితం దక్కడం లేదు. దీంతో, కమీషనర్ నేరుగా రంగంలోకి దిగారు. పెద్ద బకాయిదారుల ఫోన్ నెంబర్లు తీసుకుని, ఆయనే నేరుగా ఫోన్ చేస్తున్నారు. అలగే, వివిధ ప్రభుత్వరంగ సంస్థల అధికారులకు కూడా కమీషనర్ ఫోన్ చేస్తూ, పన్ను చెల్లింపులు జరిగేలా ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా గత మూడు నెలలుగా ఆర్ ఐల ఆధ్వర్యంలో రెవెన్యూ, సచివాలయాల సిబ్బంది టీమ్ లుగా ఏర్పడి, పన్ను వసూళ్లు చేపట్టారు. మేనేజర్ పర్యవేక్షణలో వారంతా పనిచేస్తున్నారు. ఇప్పటికి, గత ఏడాది వసూలు శాతం కు చేరారు. మరో పది రోజులు గడువు ఉన్నందున, గత ఏడాదికి చెందిన రూ. 48 లక్షలు ఎరియర్, కొత్త ఎసెస్మెంట్లో మిగిలిన రూ.58 లక్షల బకాయి కలిపి, మొత్తం సుమారుగా కోటి రూపాయలు వసూలు చేయాలనే లక్ష్యం నిర్దేశించుకున్నారు. ఈ పదిరోజులూ దీనిపైనే ప్రత్యేక దృష్టి పెట్టినట్టు కమీషనర్ చెప్పారు. ప్రజలు సహకరించాలని కోరారు.

జేఎన్‌టీయు జీవిలో మెక్అనో ఎంఎంఎక్స్ఎక్స్‌వి టెక్నికల్ సింపోజియం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక జెఎన్‌టియు జీవి యూనివర్సిటి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం,ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజనీర్స్ భారతదేశం స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో 13వ నేషనల్ స్థాయి టెక్నికల్ సింపోజియం మెక్ అ నో. ఎంఎంఎక్స్ఎక్స్‌వి-2025 గురువారం ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమమునకు గౌరవ అతిథిగా మెకానికల్ ఇంజనీరింగ్ పూర్వ విద్యార్థి టి.కార్తీక్ రెడ్డి, జి ఈ ఆయిల్ & గాస్ కంపెనీ ఇంజనీరింగ్ లీడ్‌గా బెంగళూరులో పనిచేస్తున్నారు. ఈ కార్యక్రమానికి వివిధ కళాశాలల నుండి మెకానికల్ విద్యార్థులు పాల్గున్నారు, ఆటోమోటివ్ ఇంజిన్ టెక్నాలజీ, 3డి మోడలింగ్ యూజింగ్ కేటియ, ఏరోడైనమిక్స్ వర్క్‌షాప్ ఇంటర్నల్, ఎక్స్టెర్నల్ ఫ్లూయిడ్ ఫ్లోస్ మరియు వివీధి అంశాల గురించి వివరించాడు. మెకాజైన్ 'అనే సావనీరు ఈ కార్యక్రమం నందు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్. ఆర్.రాజేశ్వరరావు మాట్లాడుతూ పరిశ్రమలో వస్తున్న ఆధునిక సాంకేతిక పరికరాలు అవి పని చేస్తున్న తీరు వంటి అంశాలపై పరిజ్ఞానాన్ని పెంచాడానికి ఇలాంటి సదస్సులు దోహద పడతాయన్నారు. గౌరవ అతిధిగా పాల్గొన్న పూర్వ విద్యార్థిటి. కార్తీక్ రెడ్డి విద్యార్థి దశలో ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులు ఉన్నత భవిష్యత్తుకు పునాదులుగా ఉపయోగపడటంతో పాటు నైపుణ్యాలు మెరుగు పరుస్తాయన్నారు. ఇంచార్జ్ వైస్' ఛాన్సలర్ ప్రొఫెసర్ డి రాజ్యలక్ష్మి, రిజిస్ట్రార్ జి.జయసుమ అభినందించారు. ఈ కార్యక్రమమనకు మెకానికల్ ఇంజనీరింగ్ విభాగము ఆదిపతి డా. కె.శ్రీనివాస్‌ప్రసాద్, ఫ్యాకల్టీ సమన్వయకర్తగా వి.మణికుమార్, డా.సి.నీలిమదేవి తదితరులు పాల్గొన్నారు.

మీ సేవలకు పూర్వ వైభవంపై హర్షం

లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన మండల మీసేవ ఆపరేటర్లు

విశాలాంధ్ర-వంగర : మీసేవ సర్వీసులు పూర్తి స్థాయిలో పునరుద్ధరిచేందుకు చర్యలు తీసుకోనున్నట్లు మంత్రి లోకేశ్ ప్రకటించటం పైమండల మీసేవ ఆపరేటర్లు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలో మండల మీసేవ కేంద్ర వద్ద మండల మీసేవ ఆపరేటర్లు అందరూ ఈ మేరకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. గురువారం నాడు మీ సేవలకు అన్ని సేవలను పునరుద్ధరిస్తామని అసెంబ్లీ సాక్షిగా రాష్ట్ర ఐటి శాఖ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రకటించడంతో వీరు ఈ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవలు పునరుద్ధరణ పట్ల వారు ప్రభుత్వం నిర్ణయంపై మాబతుకులకు భరోసా కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాంబాబు, రమణమూర్తి వాసునాయుడు రమేష్, రవిలు మాట్లాడుతూ, రాష్ట్రంలోని మీసేవ ఆపరేటర్లు గత ఐదు సంవత్సరాలుగా మీసేవలలో అన్ని సేవలు గత ప్రభుత్వం నిలుపు చేయటంతో మా బతుకులు రోడ్డున పడ్డాయని మదనపడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. మా ఇబ్బందులు మాకు మాత్రమే తెలుసు, కానీమన ఆశలు తీరే రోజు తీర్చేవారు మన ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబుగా వర్ణించారు. బుధవారం అసెంబ్లీ సాక్షిగా మీ సేవల్ని ఆదుకుంటానని బలోపేతం చేస్తానని మరీ ముఖ్యంగా ప్రతి సర్వీసు మీ సేవలోనే జరిగే ఏర్పాట్లు చేస్తానని ఐటి డిపార్ట్మెంట్లోకి మార్చి అన్ని సర్వీసులు అన్ని ప్లాట్ఫార్మ్ పై చేస్తానని మాట ఇచ్చారని, ఇది మన అందరి విజయంగా వారు వివరించారు. గత ఎనిమిది నెలలుగా మనందరం కూటమి ప్రభుత్వ ప్రతిస్పందన గురించి ఎంతో వెయిట్ చేసామో ఈరోజు మనందరికీ శుభదినంగా కొనియాడారు. ఎందువల్లనంటే మన మీ సేవలో త్వరలో మళ్లీ పూర్వ వైభవం వస్తుందని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మీసేవ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఎంఈఓ వై.దుర్గారావుకు ఘన సన్మానం

విద్యాశాఖలో దుర్గారావు సేవలు మరుగులేనివి

విశాలాంధ్ర-వంగర : మండల కేంద్రంలోని స్థానిక ఎమ్మార్సీలో గురువారం ఎంఈఓ యాగాటి. దుర్గారావుకి ఎంఆర్సి సిబ్బంది ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ 1 ప్రవీణ్ కుమార్, జగదీశ్వరి, మాట్లాడుతూ, వంగర మండలంలో సుమారుగా ఎనిమిది సంవత్సరాలగా వంగర మండల విద్యాశాఖ అధికారిగా అమూల్యమైన సేవలు అందించి, విద్యా ప్రగతికి బాటలు వేశారని వారు కొనియాడారు. ఆయన పనితనంలోనూ మరియు విధి నిర్వహణలో చురుగ్గా ఉంటూ మండలాన్ని విద్యాపరంగా జిల్లాలో ముందు వరుసలో ఎప్పుడు ఉంచడానికి కృషి చేసేవారని వారు ఆయనను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాలు అయినటువంటి ఏపిటిఎఫ్ యూటీఎఫ్ సంఘ నాయకులు వై రామకృష్ణ, ఎం ప్రసాదు, శ్రీకర్, గౌరీ శంకర్లు మాట్లాడుతూ ఎంఈఓ దుర్గారావు వంగర మండల విద్యాశాఖ అధికారిగా విద్యార్థులు ఉపాధ్యాయుల సంక్షేమానికి ఎంతగానో కృషి చేశారని, పిల్లల విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించే వారిని, అలాగే ఉపాధ్యాయ పట్ల కూడా సమయస్ఫూర్తితో వ్యవహరించే వారిని కొనియాడారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత ఎంఈఓ దుర్గారావు మాట్లాడుతూ ఈ సన్మానం నాకు మరింత బాధ్యతను పెంచిందని , నా సిబ్బందితోపాటు ఎంఈఓ లు ప్రవీణ్ కుమార్, జగదీశ్వరి మరియు ఉపాధ్యాయ సంఘాలు ఈ సన్మానం చేయడం మరింతగా బాధ్యతను పెంచిందని ఆయన అన్నారు. ఇక్కడ పనిచేసిన కాలంలో నాకు సహకరించిన నాయకులకు, అధికారులకు, ఉపాధ్యాయులకు ధన్యవాదాలు అయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్సి సిబ్బంది ఎంఐఎస్ కిరణ్ కంప్యూటర్ ఆపరేటర్ డి. టి నాయుడు, పారయ్య, సిఆర్పిలు, గణపతి,వాసు, శ్రీను, అనురాధ, సాంబశివరావు, ప్రేమ్ కుమార్, ఐ డి సిబ్బంది సంగోజీ, ఆర్ ఎల్ నాయుడు, క్రాఫ్ట్, ఆర్ట్, పీఈటీలు, పోలనాయుడు, పట్టాభి, విజయ్ కుమారి, రాఘవ కుమారి, గోపి గోపాలరావు, రాజం ఎమ్మార్సీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భారత సైన్యంలో అగ్నివీర్ ఉద్యోగాలకు అవివాహిత పురుష అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విజయనగరం కంటోన్మెంట్ : భారత సైన్యం లో అగ్నివీర్ ఉద్యోగాలకు అవివాహిత పురుష భారతీయ అభ్యర్థుల నుంచి ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 12 నుంచి వచ్చేనెల 10 వరకు www.joinindianarmy.nic.in వెబ్ సైట్ నందు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆన్ లైన్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకున్న అభ్యర్థులు వారి యొక్క అడ్మిట్ కార్డును డౌన్లోడ్ చేసుకొని యెడల ఆర్మీ ర్యాలీ నకు హాజరగు తేదీ, సమయం పొందవచ్చునని తెలిపారు. విజయనగరం జిల్లా యువత ఆన్ లైన్ పరీక్ష పాసైన వారికి ఆర్మీ ర్యాలీ (ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్) నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

పోస్టుల వివరాలు.. విద్యార్హతలు (1) అగ్ని వీర్ జనరల్ డ్యూటీ : 10వ తరగతి కనీసం 45% మార్కులతో ఉత్తీర్ణత, (2) అగ్నివీర్ టెక్నికల్ : ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథ్స్ మరియు ఇంగ్లీష్ సబ్జెక్టులతో కనీసం 50% మార్కులతో 10o2/ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రతి సబ్జెక్టులో కనీసం 40% మార్కులతో ఉత్తీర్ణత, (3) అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్ టెక్నికల్ : ఆర్ట్స్, కామర్స్, సైన్స్ సబ్జెక్టులతో కనీసం 60% మార్కులతో 10o2/ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత ప్రతి సబ్జెక్టులో కనీసం 50% మార్కులతో ఉత్తీర్ణత (4) అగ్ని వీర్ ట్రేడ్స్ మెన్ : 8వ/10వ తరగతి ఉత్తీర్ణత.

వయస్సు : అభ్యర్థులు 01.10.2004 నుండి 01.04.2008 మధ్య జన్మించి ఉండాలని తెలిపారు.

శరీర కొలతలు : ఎత్తు : అగ్ని వీర్ జనరల్ డ్యూటీ మరియు అగ్ని వీర్ ట్రేడ్స్ మెన్ వారు 166 సెం.మీ. ఎత్తు కలిగివుండాలి, అగ్నివీర్ టెక్నికల్ వారు 165 సెం.మీ. ఎత్తు కలిగివుండాలి, అగ్నివీర్ క్లర్క్/స్టోర్ కీపర్/టెక్నికల్ వారు 162 సెం.మీ. ఎత్తు కలిగివుండాలి, ఛాతీ : 77 సెం.మీ. కనీస విస్తీర్ణం కలిగి వుండి ఊపిరి పీల్చునప్పుడు 5 సెం.మీ. విస్తీర్ణం పెరగాలి. బరువు : ఎత్తుకు తగిన బరువు కలిగి వుండాలని తెలిపారు. ఎంపిక అయిన వారిని 4 సంవత్సరాల షార్ట్ టర్మ్ సర్వీస్ అగ్నివీర్ సర్వీస్ లోనికి తీసుకొంటారని తెలిపారు. దళారులు, మధ్యవర్తులను నమ్మవద్దని, ఆర్మీ రిక్రూట్ మెంట్ ఎంపిక పూర్తిగా పారదర్శకంగా ఆర్మీ వారి ఆధ్వర్యంలో జరుగుతుందని స్పష్టం చేశారు. కావున ఆసక్తి గల విజయనగరం జిల్లా యువత సదరు ఇండియన్ ఆర్మీలో చేరుటకు ఈ అవకాశమును సద్వినియోగం చేసు కొనవలసినదిగా డా.బి.ఆర్.అంబేద్కర్ జిల్లా కలెక్టరు - చైర్మన్ కోరారు. ఇతర వివరాలకు కార్యాలయపు పనివేళలో కాగాన వెంకట రమణ, మేనేజరు, సెట్విజ్ వారిని 9849913080 నందు సంప్రదించవచ్చునని తెలిపారు.

డిఎంహెచ్ఓ కార్యాలయంలో కెపాసిటీ బిల్డింగ్ జనరల్ బేస్ యాక్టివ్‌పై ట్రైనింగ్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో ఉన్న గవర్నమెంట్ , ప్రైవేట్ స్కానింగ్ సెంటర్స్ డాక్టర్స్ అందరికీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ ఎస్. జీవన్ రాణి ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్, జనరల్ బేస్ ఆక్టి పై ట్రైనింగ్ ప్రోగ్రామ్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా అందరు స్కాన్ సెంటర్స్ వారికి స్కాన్ సెంటర్లో నిర్వహించవలసిన రికార్డులు, రిజిస్ట్రేషన్ కోసం చేయవలసిన వి చేయకూడని పనుల కోసం, రిజిస్ట్రేషన్చేసుకొనుట గూర్చి, రెన్యువల్ కోసం, కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధనపు ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కె.రాణి పి సి పి ఎన్ డి టి నోడల్ ఆఫీసర్ ఆర్. అచ్చుతకుమారి, డాక్టర్ జె సి నాయుడు డెమో వి.చిన్న తల్లి, డి. పి. హెచ్. ఎన్.ఓ యం సత్యవతి, డిప్యూటీ. డెమో ఎస్ రమణ, డి.పి.ఓ రామానుజన్ నాయుడు . హెల్త్ ఎడ్యుకేటర్ ఎమ్. చాముండేశ్వరి తో పాటు జిల్లాలో ఉన్న స్కానింగ్ సెంటర్స్ డాక్టర్స్ పాల్గొన్నారు.

సీటీయూలో యువమంతన్ హేకథాన్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ ఆదేశాల మేరకు సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీలో గురువారం హేకథాన్ నిర్వహించడం జరిగింది. దీనిలో భాగం గా సెంచురియన్ యూనివర్సిటీ కంపుటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ సుబ్రత్ కుమార్ పరిదా పాల్గొని విద్యార్థులకు రాబోయే రోజులలో కంప్యూటరు విభాగం లో వచ్చే మార్పులు వాటికి అనుగుణంగా విద్యార్థులు ఏవిధంగా తయారు అవ్వాలి అనే అంశాల ను వివరించారు. అనంతరం విద్యార్థులు మాట్లాడుతూ తమ పరిశోధన అంశాలను వివరించి ప్రెసెంటేషన్ చేశారు. టూరిజం విభాగానికి చెందిన సహాయ ప్రొఫెసర్ డా. కుసుమ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమం లో ప్రో. జితేంద్ర మోహన్ మిశ్రా, డా. ప్రమా చటర్జీ, డా. దేబాన్జనా నాగ్ విద్యార్థులు పాల్గొన్నారు.